ఆలనా..పాలనా లేక అధ్వాన స్థితిలో...
ఆలె నరేంద్రపార్కు

• పార్కులో పేరుకుపోయిన చెత్తా చెదారం • పిల్లలు ఆడుకోవటానికి ఆట వస్తువులు కరువు
• దుర్గంధంతో సేద తీరలేని పరిస్థితి • పార్కును సుందరీకరించాలని స్థానికుల విజ్ఞప్తి



ఎండిపోయిన చెట్లు, కొమ్మలు పార్కులో చెత్తా చెదారం,



ఆల్విన్‌కాలనీ: నగరంలోని పార్కులను అభివృద్ధి చేసి పార్కుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వల్ల పార్కులు అపరిశుభ్ర వాతావారణంలో ఉంటున్నాయి. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ జలకన్య సెంటర్‌లోని ఆలె నరేంద్ర పార్కు అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా ఉండటంతో పార్కులో సేద తీరాలంటనే స్థానికులు జంకుతున్నారు. పార్కులో చెత్తా చెదారం పేరుకపోవటంతో కుళ్లిపోయిన చెత్త వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం కూడా పార్కులో సేద తీరలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస వసతులైన వాకింగ్‌ట్రాక్ చుట్టూ బండలు, చిన్నారులు ఆడుకోవడానికి ఆట వస్తువులు కూడా లేకపోవడంతో పోకిరీలకు అడ్డాగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. వాకింగ్ ట్రాక్ బురదమయంగా ఉండటంతో జారి పడుతున్నామని వాకర్స్ పేర్కొంటున్నారు. పార్కులో చిన్నారులు ఆడుకోవడానికి గడ్డి మైదానాన్ని ఏర్పాటు చేసి వాటి నిర్వహణ కూడా బాగుండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అంతేకాకుండా పార్కులో విద్యుత్ మోటార్‌కు ఏర్పాటు చేసి ఫీజ్ బాక్స్ నేలపై వేలాడుతూ ప్రమాదకరంగా ఉందని పలువురు వాకర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కులోని టాయిలెట్లు సైతం శుభ్రంగా లేకపోవంతో వాటిని ఉపయోగించలేని పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. పార్కులో రాత్రి వేళల్లో లైట్లు కూడా లేకపోవడంతో కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని దీని వలన పార్కులో కూర్చోలేని పరిస్థితి నెలకొంటుందని తెలుపుతున్నారు. పార్కు నిర్వహణ చూడాల్సిన అధికారులను స్థానికులు ప్రశ్నించినప్పుడు అప్పుడే మాత్రమే హడావుడి చేస్తున్నారు తప్పిదే అసలు సమస్యలపై దృష్టిసారించడం లేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా పార్కులో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి స్థానికులు సేద తీరేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పార్కు నిర్వహణ గాలికి...



ఆల్విన్‌కాలనీలో ఉన్న ఒక్క పార్కును అధికారులు గాలికి వదిలి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన ప్పటికీ పార్కును స్థానిక అధికారులు పట్టించుకోకపోవటంతో స్థానికులకు అసౌకర్యంగా మారింది. రాత్రుల్లోపోకిరీలకు అడ్డాగా మారింది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు జనకన్య సెంటర్‌లోని పార్కుని సందర్శించి చిన్నారులకు ఆట వస్తువులు, వయోవృద్ధులు సేద తీరేందుకు సౌకర్యాలు కల్పించాలి. వయో వృద్ధులకు కాలక్షేపానికి న్యూస్ పేపర్లు ఏర్పాటు చేయాలి.

– శ్రీకాంత్, స్థానికుడు





జలకన్య సెంటర్‌లోని పార్కులో పడిపోయిన హైమాస్ట్ విద్యుత్ స్తంభం, ప్రమాదకరంగా వైర్లతో కింద ఉన్న ఫ్యూజ్ బాక్స్

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కృతజ్ఞతలు

ఆస్‌బెస్టాస్ కాలనీకి ఆర్‌టీసీ బస్సు సౌకర్యం



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్న అసోసియేషన్ నాయకులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీకి ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించినందుకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసిన ఆస్ బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41సి ఆర్‌టిసి బస్సు సౌకర్యం నేటి నుంచి ఆస్‌బెస్టాస్ కాలనీ నుంచి అఫ్జల్‌గంజ్ వరకు రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. కాలనీ, పరిసర ప్రాంత ప్రజలు బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్సు సౌకర్యం వల్ల ఎన్నో ఏళ్ల సమస్య తీరిందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడింద, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ఉందని తెలిపారు. ప్రజలకు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్థులకు ఈ బస్సు ఎంతో ఉపయో గపడుతుందన్నారు. తక్కువ ఖర్చుతో, సురక్షిత, సుఖవంతమైన ప్రయాణానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ చొరవతో బస్సు సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్‌బెస్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, జనరల్ సెక్రటరీ మహమ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరి ఎంఎ రఫీక్, ట్రెజరర్ పుష్ప, అబ్దులు తదితరులు పాల్గొన్నారు.

గరుడ ప్రసాదం పంపిణీ



ధ్వజారోహణ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్ దంపతులు

మోతీనగర్: సంతానం లేని మహిళలు గరుడ ప్రసాదం స్వీకరించినట్లయితే సంతానం కలుగుతుందని పూర్వకాలం నుంచి భక్తుల ప్రగాఢ విశ్వాసం అని శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లోని శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ పుష్కర 12వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సుప్రభాత సేవ, నిత్య ఆరాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, శాంతి పటం, వేద విన్నపం, కుంభ ఆరాధన, పూర్ణాహుతి, ధ్వజారోహనం, బలహరణం, నివేదన, సంతానార్థులకు గరుడ ప్రసాదం పంపిణీ వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గుత్తికొండ రామకృష్ణ, పులిగొళ్ల అంజమ్మ, కుక్కిరాల ప్రశారరావు, తుంగం రామారావు, తెనాలి కేశవ రావు, కాల్వాల ఏడుకొండలు, చిలుకల కృష్ణారెడ్డి, బొంతు హరికృష్ణ, వెంకన్న, వరలక్ష్మీ, కృష్ణవేణి, టి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపండి



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటిని పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్డు నెంబర్ 15 ఫేజులో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తోందని స్థానికులు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గురువారం ఆయన స్వయంగా సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై పారుతున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. రానున్న వర్షాకాలంలో ఈ సమస్య అధికం అవుతుందని, మురుగు నీరు రోడ్డుపై కాకుండా కాలువలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కు ఇన్‌స్పెక్టర్ శ్రవణ్, నాయకులు ఆనంద్, సుశీల్, లీడర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు

బాలానగర్: గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని జీహెచ్‌యంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. అంతేకాకుండా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు తెచ్చుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు మంచి బహుమతి అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎల్. శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్‌జ్యోతి, పార్టీ నాయకులు మహమ్మద్ ఖాజా, ఎలిజల యాదగిరి, శ్రీనివాస ముదిరాజ్, బాజని నాగేందర్‌గౌడ్, ప్రేమ్ సాగర్, నాగరాజు గౌడ్, మానేపల్లి రాము, మహమ్మద్ సోఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక మార్పు



దీనబంధు కాలనీలో మదర్స్ లాప్ ప్లే స్కూల్‌ను ప్రారంభిస్తున్న సత్యనారాయణ తదితరులు

కూకట్‌పల్లి: విద్యతోనే సమాజ మార్పు సాధ్యమని అందుకే తక్కువ ఫీజులతో నాణ్యమైన అందించాలని కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి దీనబంధు కాలనీలో మదర్స్ లాప్ ప్లే స్కూల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రిన్సిపాల్ పర్సి సత్యవేణికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌యస్ డివిజన్ అధ్యక్షుడు ఏ. లక్ష్మీ నారాయణ, ఎస్‌వియస్ శెట్టి, మహేష్,వెంకటయ్య, నర్సింహ, ఎర్రన్న, శ్రీధర్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

నాలా రిటర్నింగ్ వాల్ పనుల పరిశీలన



రిటర్నింగ్ వాల్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, తదితరులు

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ జింకలవాడలో రూ. 90 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నాలా రిటర్నింగ్ వాల్ పనులను స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలతో కలిసి స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా రిటర్నింగ్‌వాల్ వద్ద కొద్దిగా ఇళ్లలు డ్యామేజ్ అయి, ఇళ్ల కోల్పోయే పరిస్థితి వచ్చిందని స్థానికులు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉండాలంటే నాలా రిటర్నింగ్ వాల్ ఉంటేనే బాగుంటుందన్నారు. అధికారులు ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆలోచించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, సుదర్శన్‌రెడ్డి, బాల నరసింహులు, రాములు, అంజి, రాజు, వెంకటేష్, ఫిరోజ్, సాయి, సాయి కుమార్, లక్ష్మణ్, వెంకటేష్, ఫరూఖ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

హిమాయత్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలోని కురుమ సామాజికవర్గ ప్రతినిధి బీర్ల అయిలయ్యకు రాష్ట్ర మంత్రివర్గంలోకి తక్షణమే తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ కురుమ రాజకీయ జేఏసీ డిమాండ్ చేసింది. గురువారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జేఏసీ నేత జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణతో కలిసి వంశీకృష్ణ మాట్లాడారు. కుల ప్రాతినిధ్యం లేకుండా దేశంలో దాదాపు ఏ మంత్రివర్గం లేదన్న విషయాన్ని ఆ టయన గుర్తు చేశారు. బీర్ల అయిలయ్యకు తక్షణమే మంత్రి పదవి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

జాతీయ క్రీడా కోడ్ అమల్లోకి తీసుకురావాలి

హిమాయత్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం జాతీయ క్రీడా కోడ్‌ను వెంటనే అమల్లోకి తీసుకురావాలని తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏ టోర్నమెంట్ జరిగిన సంబంధిత క్రీడల్లో గుర్తింపు కలిగిన రాష్ట్ర, జిల్లా క్రీడా సంఘాల అనుమతితోనే జరిగాయని గుర్తు చేశారు. ఇష్టారాజ్యంగా టోర్నమెంట్‌లు పెడుతూ క్రీడాకారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

పంటల మద్దతు ధరలకు చట్ట భద్రత కల్పించాలి

హిమాయత్‌నగర్: రైతుల పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు రుణ విమోచన చట్టాలను సాధించుకున్నప్పుడే అవిశ్రాంత రైతు ఉద్యమ నాయకులు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అతుల్ కుమార్ అంజాన్‌కు మనమిచ్చే ఘన నివాళి అవుతుందని రైతులు సంఘాల నాయకులు, వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్‌లో బుధవారం సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అతుల్ కుమార్ అంజాన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త రావుల వెంకయ్య మాట్లాడుతూ... రైతు ఉద్యమ నాయకులు అతుల్ కుమార్ అంజాన్ మరణం భారత రైతాంగంతో పాటు ఏఐకేఎస్ తీరని లోటు అన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటా

సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి



సమస్యలపై చర్చిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

కూకట్‌పల్లి: ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వారికి అందుబాటులో ఉంటామని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను ఆమె కార్యాలయంలో కలిశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు, డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్, స్లాబ్ వేయటం, నాలాల్లో పూడికతీయటం వంటి పనులపై రమేష్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు నియోజకవర్గంలో కూరగాయల మార్కెట్ల ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అవసరమైన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు సమకూరుస్తామన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ,బి బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్

హిమాయత్‌నగర్: జీవో నెం.1ను ఉల్లంఘిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, స్టేషనరీలను పాఠశాలలో విక్రయిస్తున్న హిమాయత్ నగర్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ నిబంధనలను బేఖాతరు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ పోరాటంతో గౌతమ్ మోడల్ స్కూల్ పుస్తకాలు, యూనిఫామ్‌లు విక్రయిస్తున్న గదిని హైదరాబాద్ జిల్లా డిప్యూటీ విద్యాశాకాధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. ఈ నెల 4వ తేదీన సదరు పాఠశాలకు అధికారులు వచ్చి సర్వే నిర్వహిస్తే, తమ పాఠశాలలో ఎటువంటి అమ్మకాలు జరపడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాలని, నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులకు శిక్షణ

మూసాపేట: నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. కూకట్‌పల్లి రాందేవ్‌రావ్ ఆసుపత్రిలో గురువారం పోలీసుల 4వ బ్యాచ్ ట్రైనింగ్ ముగిసింది. నూతన క్రిమినల్ చట్టాలపై కూకట్‌పల్లి డివిజన్‌లోని ట్రాఫిక్, ఎస్‌టీటీ విభాగాల ఆఫీసర్లు పాల్గొన్నారు. ఆఫీసర్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులు బాలానగర్ అడిషనల్ డిసిపి సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసిపి శ్రీనివాస్, సిఐ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నూతన క్రిమినల్ చట్టాలపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు



కిషన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మహేందర్

మోతీనగర్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని గురువారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాని అన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో జోనల్ కమిషనర్ టెలి కాన్ఫరెన్స్

కూకట్‌పల్లి: బక్రీద్, బోనాలు పండుగలతోపాటు వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు సమన్వయంతో ముందుకెళ్తూ అప్రమత్తంగా ఉండాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం డిసి, ఇఇ, ఎస్‌ఈ, కెపిజెడ్, ఏఎంఓహెచ్‌లతో టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షా సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కూకట్‌పల్లి జోన్ పరిధిలో బక్రీద్ పండుగ, బోనాల పండుగ, వర్షాకాలంలో చేపట్టవలసిన పనులపై ప్రణాళిక, శ్మశాన వాటికలు, పలు పార్కుల్లోని లైట్లు వంటి విషయాలపై సమీక్షించారు. బోనాల ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని సూచించారు. పారిశుధ్యంపై ఫ్లోటింగ్ పాయింట్స్ వర్కుకు సంబంధించిన ఫొటోలు తప్పకుండా గ్రూపులో పోస్టు చేయాలని, రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు నివసించే ప్రాంతాల్లో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా చెరువుల ప్రాంతాల్లో ఫెన్సింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులన్నిటిని 16వ తేదీలోపు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో కార్పొరేటర్లు లేవనెత్తిన అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రతిపాదిత పనులను పరిశీలించి పరిపాలనా అనుమతి కోసం సమర్పించాలన్నారు. సెల్లార్ల తవ్వకాలను నిషేధించడమైందని తెలిపారు. ఏదైనా లోతైన తవ్వకం కనిపిస్తే బారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. దోమల నియంత్రణకు ఆయిల్ బాల్ స్ప్రే వంటి కార్యక్రమాన్ని డిసిలు పర్యవేక్షించాలన్నారు. బక్రీదు పండుగ దృష్ట్యా చెత్త సేకరణ కోసం ప్రజలకు ప్లాస్టిక్ సంచులను జూన్ 16వ తేదీలోగా పంపిణీ చేయాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగుల పంపిణీని ఎస్‌ఎఫ్ఏలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎక్కువ చెత్తా చెదారం ఉన్న ప్రాంతాల్లో శుభ్రం చేసేందుకు అదనపు వాహనాలను రామ్‌కీ ద్వారా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రతం



ఎస్‌ఎం మోడల్ స్కూలులో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మూసాపేట: మూసాపేట జనతానగర్‌లోని ఎస్‌ఎం మోడల్ స్కూలులో గురువారం సత్యనారాయణ స్వామి వ్రాతం, హోమం నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి. వినేష్‌సింగ్ మాట్లాడుతూ వేసవికాలం అనంతరం పాఠశాలలు ప్రారంభం కావడంతో పాఠశాల ఆవరణలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించామని తెలిపారు. మేమంతా పాఠశాల ఆవరణలో ఒకే కుటుంబ సభ్యులమన్నారు. ఈ కార్యక్రమంలో పంచశీల స్కూల్ కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, గౌతమి, పాఠశాల కరస్పాండెంట్ గణపతి, పాఠశాల ఉపాధ్యాయులు దేవేందర్, కోటేష్, లోకేష్, దేవదానం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



రాజును శాలువా కప్పి ఘనంగా సన్మానిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తదితరులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మహానంది అవార్డు అందుకున్న పిట్లరాజును తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియెటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనవాస్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అభినందించి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం అయనను పలువురు బీఆర్‌ఎస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీను, ఉదయ్‌కుమార్ యాదవ్, బుర్రి యాదగిరి, మల్లేష్‌యాదవ్, శ్రీశైలం చారి, పోచయ్య, ఉమా, అశోక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచి మాటలు ఆలకిస్తేనే ఉన్నత స్థాయికి..

బర్డ్స్ అండ్ బ్లూమ్స్ పాఠశాలలో విద్యార్థులకు ఆశీర్వాద కార్యక్రమం...



బర్డ్స్ అండ్ బ్లూమ్స్ పాఠశాలలో విద్యార్థుల ఆశీర్వదిస్తున్న ఉపాధ్యాయులు

మోతీనగర్: విద్యార్థినీ, విద్యార్థులు బాల్య దశలో తల్లి దండ్రులు చెప్పిన మంచి విషయాలను తూచా తప్పకుండా పటిస్తూ జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లే విధంగా కష్ట పడాలని బర్డ్స్ అండ్ బ్లూమ్స్ స్కూల్ డైరెక్టర్ శశిభూషణ్ పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభం సందర్భంగా గురువారం మూసాపేట డివిజన్ మోతీనగర్, కబీర్‌నగర్, బాలాజీ స్వర్ణపురి కాలనీలోని పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చే విద్యార్థులను ఆశీర్వదించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశలో నేర్చుకున్న కొన్ని మంచి విషయాలు జీవితాంతం తోడుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతిప్రియ, తదితరులు పాల్గొన్నారు.